క్లుప్తంగా

ఆర్థిక సాయం

టేకుమట్ల: మండల కేంద్రానికి చెందిన మచ్చ అశోక్ గతంలో అనారోగ్యంతో మృతి చెందాడు. అశోక్ తండ్రి మచ్చ మొండయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని అశోక్ బాల్య మిత్రులు సోమవారం పరామర్శించి, రూ.20వేల ఆర్థిక సాయం అందించారు. వైస్ ఎంపీపీ పోతనవేని ఐలయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గునిగంటి మహేందర్, మాచర్ల ప్రసాద్, గిరవేని తిరుపతి, బాస్కర్, చంద్రమౌళి, దేవేందర్, తుమ్మల ఐలయ్య, కవిందర్, మహేందర్, సాంబమూర్తి, తిరుపతి, శ్రీనివాస్, రాజయ్య, కుమానస్వామి, శ్రీనివాస్, శివాజీ, శ్రీధర్, రమేష్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ఉద్యోగం ఇప్పించండి



టేకుమట్ల: తన కుమారుడికి ఉద్యోగం ఇప్పించండి సారూ అంటూ అధికారులను, ప్రజాప్రతినిధులను ఓ తండ్రి వేడుకుంటున్నాడు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని వెల్లంపల్లి గ్రామానికి చెందిన శ్రీపతి రాజయ్య, తన కున్న వ్యవసాయ భూమిలోని అర ఎకరాన్ని విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఇచ్చాడు. భూమి ఇస్తే కటుంబ సభ్యుల్లో ఒకరికి విద్యుత్ సంస్థలో ఉద్యోగం ఇస్తామని పాలకులు చెప్పగా తన కొడుక్కి ఉద్యోగం వస్తుందనే ఆశతో భూమిని ఇచ్చినట్లు తెలిపారు. భూమి ఇచ్చి సంవత్సరాలు గుడుస్తున్న తన కుమారుడికి ఉద్యోగం ఇవ్వలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి విద్యుత్ శాఖలో ఉద్యోగం కల్పించాలని కోరుతున్నాడు.

హిజ్రాల శ్రమదానం



కాటారం: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని మద్దులపల్లిలో సోమవారం హిజ్రాలు శ్రమదానం నిర్వహించారు. గ్రామస్తులతో కలిసి పలు కాలనీల్లోని చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు తొలిగించారు. ప్రతి ఒక్కరూ ఒక గంట పాటు శ్రమదానం చేయాలని పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌జెండర్స్ ప్రూటీ, రస్నా, సాధి, చౌదరి పాల్గొన్నారు.

గొడుగుల పంపిణీ

మహాముత్తారం: మండలంలోని యామన్‌పల్లి, మహాముత్తారం, బోర్లగూడెం తదితర గ్రామాల్లో వారసంతల్లో కూరగాయలు అమ్ముకునే పలువురి వ్యక్తులకు పుట్టలింగమ్మ చారిట్రబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు గొడుగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెండ వెంకటస్వామి, బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాదారపు స్వామి, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు పెరటి సతీష్, పెగడపల్లి మాజీసర్పంచ్ శ్రీరాం నాయక్ తదితరులు ఉన్నారు.

రోడ్ల మరమ్మతు చేయించండి

టేకుమట్ల: రైతుల పంట పొలాల్లోకి వెళ్లే దారులకు మరమ్మతు చేపించండి అని సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారెపెల్లి మల్లేష్ అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామాల నుంచి పంట పొలాల్లోకి వెళ్లే దారి గుంతలమయంతో పాటు, బుదమయం కావడంతో రైతులు పంట పొలాల్లోకి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక వర్షాలు పడితే నడవలేని దుస్థితి ఉందని వాపోయారు. కావున నాయకులు, అధికారులు స్పందించి రైతులు పంట పొలాల్లోకి వెళ్లే దారికి మరమ్మతులు చేపించాలని డిమాండ్ చేశారు.

స్వాతంత్ర్య సమరయోధుడి మృతి



జగన్నాథరెడ్డి (ఫైల్)

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలోని కోటంచ గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు కూనాడి జగన్నాథరెడ్డి(96) సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతిపై పలువురు విచారం వ్యక్తం చేశారు. మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

వందరోజుల్లో ఆరు గ్యారంటీల అమలు

ములుగు రూరల్ : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యాంటీలను అమలు చేస్తోందని కాంగ్రెస్ యూత్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్ అన్నారు. ఈ మేరకు సోమవారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని బండారుపల్లి, ఇంచర్ల గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో సాధించుకున్న తెలంగాణలో నిరంకుశ పాలన సాగుతుందన్నారు.

భూపాలపల్లి అర్బన్: గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు



కాటారం: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..



కాటారం: గాంధీ విగ్రహ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ శ్రీహర్షిణి





చిట్యాల: జూకల్‌లో..



భూపాలపల్లి రూరల్: సుభాష్‌కాలనీలో..

మహాత్ముడి స్ఫూర్తితో ముందుకెళ్లాలి

జాతిపితా మహాత్మా గాంధీ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గాంధీజీని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అహింసా మార్గంతో దేశప్రజలను ఏకం చేసి స్వాతంత్ర్యం సాధించిన గొప్ప మహనీయుడు అని కొనియాడారు. ప్రజలు, యువత మహాత్మాగాంధీ ఆలోచన స్ఫూర్తితో ముందుకెళ్లాలన్నారు.

\- సాక్షి నెట్‌వర్క్



మల్హర్: ఎంపీడీఓ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న వైశ్యులు



చిట్యాల: నవాబుపేటలో..



మొగుళ్లపల్లిలో..



భూపాలపల్లి రూరల్‌లో..



భూపాలపల్లి రూరల్: పెద్దాపూర్‌లో..



మొగుళ్లపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో..

గాంధీ వేషధారణలో విద్యార్థి



టేకుమట్ల: మండలంలో సోమనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను సోమవారం అంగన్‌వాడీ టీచర్ తిరుమల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని గాంధీ వేషధారణతో అలంకరించారు.

బలహీన వర్గాల పక్షాన కేవీపీఎస్



జెండా ఆవిష్కరిస్తున్న మహేందర్

కాటారం: కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం బలహీన వర్గాల ప్రజల పక్షాన నిలిచి ఆవిర్భావం నుంచి అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్ అన్నారు. మండల కేంద్రంలో కేవీపీఎస్ ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. కేవీపీఎస్ జెండాను ఎగరవేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ.. కుల వివక్షను రూపు మాపి బలహీన వర్గాలకు అండగా నిలవడమే లక్ష్యంగా కేవీపీఎస్ ఆవిర్భావం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుమార్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆతుకూరి శ్రీకాంత్, కేవీపీఎస్ నాయకులు చిట్యాల చందు, రాజన్న, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆవిర్భావ వేడుకలు

పలిమెల: మండలంలోని పంకెన గ్రామంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆవిర్భావ వేడుకలను నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. కేవీపీఎస్ మండల అధ్యక్షుడు పాగె పొట్టయ్య ముఖ్య అతిథిగా పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, సంఘం జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సమాజంలో కుల వివక్షత రూపుమాపాలన్నారు. కుల వివక్షత కారణంగా సమాజంలో మనుషుల మధ్య అంతరాలు, తగాదాలు ఏర్పడుతున్నాయని, ఈ వివక్షతను రూపుమాపేందుకు ప్రతి ఒక్క కేవీపీఎస్ కార్యకర్తలు ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పాగె సంతోష్, పంకెన సర్పంచ్ బొచ్చు శ్రీను, పాగు రామచంద్రం, దుర్గం తిరుపతి, రాయపర్తి రమేష్, పాగె మోహన్, పాగె తిరుపతి, శ్రీను, సుధాకర్, శంకరయ్య, రాజయ్య, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ పుష్పలత

పలిమెల: మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణ పనులను సోమవారం సర్పంచ్ జవ్వాజి పుష్పలత కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈ నితిన్‌కుమార్, కార్యదర్శి శ్రీధర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దందేర రాజేందర్, నాయకులు సురేష్, సారయ్య, బాలు, తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత



బియ్యం అందజేస్తున్న అక్రం

టేకుమట్ల: మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన బోయిని ఓదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ మండల యువజన నాయకుడు ఎండీ అక్రం పరామర్శించి, 50కిలోల బియ్యం అందజేశారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు అందజేసినట్లు తెలిపారు. ఉప సర్పంచ్ ఊటిపెల్లి శ్రీను, బోయిని కిష్టయ్య, రాజయ్య, కుమార్, రాజయ్య, రజినీకాంత్, వీరయ్య, శ్రీను, సదయ్య, చంద్రయ్య, పవన్, శ్రీకాంత్, పోశాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అనిల్

మల్హర్: గాంధీ జయంతి సందర్భంగా మండలంలో తాడిచర్ల గ్రామ పంచాయతీ ఆవరణలో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ సేవలపై ఆరోగ్యశ్రీ టీం లీడర్ అనిల్ సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ పరిధిలో ఒక్కో కుటుంబానికి రూ.2లక్షల నుంచి రూ.5లక్షలు పెంచినట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ డిజిటల్ హెల్త్ కార్డులకు సంబంధించి ఆయుష్మాన్ భారత్ కింది ఈ కేవైసీ చేయించుకున్న వారు ఇప్పుడు ఈ కేవైసీ చేయించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఈపథకం ద్వారా 1672 వ్యాధులకు చికత్స అందించడం జరుగుతుందన్నారు. భూపాలపల్లిలో నాలుగు ఆస్పత్రిల్లో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీలో చికిత్స అందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుంకరి సత్తయ్య, ఆరోగ్య మిత్రాలు రాము, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలను మోసం చేసిన కేసీఆర్



మాట్లాడుతున్న జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఫాజిల్

కాళేశ్వరం: మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని వాగ్దానం చేసి కేసీఆర్ మోసం చేశారని కాంగ్రెస్ మైనార్టీ జిల్లా సెల్ అధ్యక్షుడు ఫాజిల్ అన్నారు. సోమవారం కాళేశ్వరంలో ఏర్పాటు చేసిన మైనార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మైనార్టీ నాయకులు మాట్లాడుతూ.. మోదీ, కేసీఆర్, అసదొద్దీన్ ఓవైసీలు ముగ్గురూ ఒక్కటే అన్నారు. వారి కపట ప్రేమలు నమ్మద్దని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 4శాతం రిజర్వేషన్‌లు కల్పించి మైనార్టీలను ఆదుకున్నారన్నారు. మైనార్టీ సెల్ జిల్లా నాయకులుగా ఎంపికైన ఇర్షాద్, షేక్ జానీ, సలాఉద్దీన్, గయాజ్‌ఖాన్‌లతో పాటు ఇతరులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అరుణ, మాజీ ఎంపీపీ సత్తమ్మ, దేవస్థాన మాజీ డైరెక్టర్ మెంగాని అశోక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, జమామసీద్ ప్రెసిడెంట్ అమీన్, మండల మైనార్టీ అధ్యక్షుడు అస్రర్, శకీల్, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు రాజబాపు, మంగాయి లక్ష్మణ్, నయీమ్, షాహీన్, కాళేశ్వరం గ్రామశాఖ అధ్యక్షుడు సమద్, యూత్ నాయకులు బాబా, రయాన్, ఫరీద్ తదితరులు ఉన్నారు.

ఘనంగా ఏఎమ్మార్ వార్షికోత్సవం



కేక్ కట్ చేస్తున్న ప్రభాకర్‌రెడ్డి

మల్హర్: మండల కేంద్రం తాడిచర్ల ఏఎమ్మార్ (కాపురం) క్యాంపు కార్యాలయంలో ఏఎమ్మార్ 31వ వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎమ్మార్ వైస్ ప్రెసిండెంట్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో షిర్డీసాయి బాబాకు రుద్రాభిషేకం, పూజలు నిర్వహించారు. అధికారులు, కార్మికులు, ఉద్యోగులు పని విషయంలో రక్షణతో కూడిన జాగ్రత్తలు తీసుకుంటూ అందరూ కూడా కంపెనీని సొంత ఇంటిలా భావించాలని ప్రభాకర్‌రెడ్డి సూచించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మైన్ మేనేజర్ కేఎస్ఎన్ మూర్తి, సెఫ్టీ అధికారి సురేష్‌బాబు, వాడీజీఎం రవికుమార్, కార్మికులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన



వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

భూపాలపల్లి అర్బన్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం చిత్తశుద్ధితో వెంటనే పరిష్కరించాలని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేసి నిరసన వ్యక్తం ఏశారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ.. ప్రభుత్వ బడుల్లో కార్మికులకు బిల్లులు ఇవ్వక పోవడంతో వర్కర్లు అప్పుల పాలై దుర్భర జీవితం గడుపుతున్నారని వివరించారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా బడ్జెట్ విడుదల చేస్తున్నారే తప్ప కార్మికుల అకౌంట్లో డబ్బులు వేయడం లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్మికులు మెరుగు రమేష్, వరలక్ష్మి, స్వర్ణలత, మల్లమ్మ, రాజేశ్వరి, భవాని, భాగ్య, రజిని, రజిత, సరస్వతి, సుగుణమ్మ, పుష్ప, పద్మ, సరోజన పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

టేకుమట్ల: మండలంలోని గర్మిళ్లపల్లి ఉన్నత పాఠశాలలో 1995 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలలోని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం మిత్ర బృందం కొనసాగిస్తున్న జీవన ప్రయాణాన్ని ఒకరికొకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు పొలాల తిరుపతిరెడ్డి, బొద్దిరెడ్డి ఇంద్రసేనారెడ్డి, పింగిళి నారాయణరెడ్డి, పూర్వ విద్యార్థులు దాసారపు సదానందం, సమ్మయ్య, సత్యనారాయణ, ఆరెపెల్లి శ్రీనివాస్, తీర్థాల శ్రీనివాస్, భాగ్యలక్ష్మీ, అన్నపూర్ణ, శ్రీదేవి, దామోదర్, సమ్మయ్య, స్వామి, కుమార్, చేరాలు, రవికుమార్, రాజయ్య పాల్గొన్నారు.

ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



చిట్యాల: సమ్మె చేస్తున్న ఆశ వర్కర్లు



కాటారం: వినతిపత్రం అందజేస్తున్న ఆశకార్యకర్తలు

చిట్యాల: మండలంలో పని చేస్తున్న ఆశవర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని మండల అధ్యక్షురాలు కుంచాల రాధిక డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆశ వర్కర్లతో సమ్మె కొనసాగిస్తున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఆశవర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఏనిమిది రోజులగా సమ్మె చేస్తున్న కనీసం ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరైంది కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశవర్కర్లు తాటిపెల్లి సాయివేద, లక్ష్మీ, కల్యాణి, మానస, అనిత తదితరులు పాల్గొన్నారు.



మల్హర్: నిరసన తెలుపుతున్న ఆశకార్యకర్తలు

మల్హర్: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గాంధీ జయంతిను పురస్కరించుకొని మండలంలోని తాడిచర్లలో గాంధీజీ విగ్రహానికి ఆశవర్కర్లు సోమవారం వినతిపత్రం సమర్పించి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమకు రూ.18వేల పారితోషికం పెంచి ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు, ప్రమాద బీమా సౌకర్యం రూ.5లక్షలు ఇవ్వాలని తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు.

కాటారం: తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ.. ఆశ కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె మండల కేంద్రంలో కొనసాగుతుంది. ఇందులో భాగంగా సోమవారం ఆశకార్యకర్తలు మండల కేంద్రంలో గాంధీజీ చిత్రపటానికి వినతిపత్రం సమర్పించి నిరసన తెలిపారు. నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం తమను పట్టించుకోకపోవడం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేశారు. డిమాండ్లు నెరవేర్చే వరకూ సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



పార్టీలో చేరిన వారితో శ్రీధర్‌బాబు

మహాముత్తారం: మండలకేంద్రంతో పాటు పొలంపల్లి గ్రామానికి చెందిన పలువురు మహిళలు, యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఆదివారం రాత్రి మంథనిలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాపు తదితరులు ఉన్నారు.